మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఖర్చులు తగ్గించాలి

పెద్దపల్లి, మార్చి25: మున్సిపాలిటీల్లో అనవసర ఖర్చులు తగ్గించి, ఆదాయాన్ని పెంచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మున్సిపల్ ఆదాయ వనరులపై దృష్టి సారించాలన్నారు. ప్రతి వార్డు, డివిజన్‌లో 100 శాతం పన్ను వసూళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు పన్నులను అవసరమైన చోట రీ –అసెస్మెంట్ చేయాలని సూచించారు. వ్యయాలు తగ్గించుకుంటూ, ఆదాయాన్ని జాగ్రత్తగా అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని, ప్రజల మౌలిక వసతుల కల్పన పనులకు బడ్జెట్ కేటాయింపులు ఉండాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నియంత్రణకు పటిష్ట నిఘా

రివార్డు అందజేస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

గోదావరిఖని, మార్చి 25: గంజాయి నియంత్రణకు పటిష్ట నిఘా ఉంచాలని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశం కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా సీపీ పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్షించారు. నేర నియంత్రణకు పోలీసు అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు రెండుగంటల పాటు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు , బాధితులకు కేటాయించాలన్నారు. అనంతరం గంజాయి స్వాధీనం కేసుల్లో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి రివార్డులు అందజేశారు. డీసీపీలు భాస్కర్, కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, గోదావరిఖని, పెద్దపల్లి ఏసీపీలు రమేశ్, కృష్ణ, మల్లారెడ్డి, ట్రాఫీక్ ఏసీపీ నరసింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ ఎనివాస్, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

సైబర్‌క్రైమ్‌పై అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 25: సైబర్‌క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వీటీసీలో సైబర్ నేరాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెడ్‌కానిస్టేబుల్ ఎ శంకర్ అవగాహన కల్పించారు. సైబర్‌క్రైమ్‌లో మోసపోయిన వారు 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇక్కడ హెడ్‌కానిస్టేబుల్ శేక్ రియాజ్, పెద్దల సంతోశ్, కానిస్టేబుల్స్ కీర్తి వెంకటేశ్, తిరుపతి, నిమ్మతి శ్రీను, వాసు ఉన్నారు.

ఆశ కార్యకర్తల కన్నెర్ర

కమాన్‌పూర్ : రాస్తారోకో చేస్తున్న ఆశ కార్యకర్తలు

పెద్దపల్లి టౌన్, మార్చి25: తమ డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ తరలిన ఆశ కార్యకర్తలను ఎక్కడిక్కడ పోలీసులు అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సీఐటీయూ నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి మాట్లాడారు. ఆశల కార్యకర్తలకు కు కనీసవేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు రేణుక, జ్యోతి, స్వప్న, రాధ,వెంకటేశ్వరి, తిరుమల, రేణుక, పద్మ, లత, శోభ, అనూష్, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

ఆశ కార్యకర్తల రాస్తారోకో

కమాన్‌పూర్,మార్చి 25: డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున ఆశ కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కమాన్‌పూర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆశ కార్యకర్తలు రాస్తారోకో చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంగలి అమృత, బర్ల రమాదేవి, దేవి మల్లేశ్వరి, తనుకుల విజయ, గొట్టె రాజేశ్వరి, శిలారపు కళ్యాణి, బేద కృష్ణవేణి, బంక శ్యామల, పంతకాని పుష్పలత, మేకల గౌతమి, చిప్పకురి స్వరూప, బర్ల స్వప్నలు పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం,మార్చి25: ధర్మారం మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు రాస్తారోకో చేశారు. ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల వాగ్దానాలు అమలు చేసే దాకా ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు.

మతిస్థిమితంలేని మహిళకు ఆశ్రయం

మతిస్థిమితం లేని మహిళ తో అధికారులు, పోలీసులు

పెద్దపల్లి రూరల్, మార్చి 25: మతిస్థిమితం లేని ఓ మహిళను సామాజిక కార్యకర్తలు మంథని వెంకటేశ్వర్లు, ఐత లక్ష్మినర్సయ్య, బొబ్బిలి సత్యనారాయణగౌడ్ గుర్తించి అధికారుల ద్వారా ఆమెకు ఆశ్రయం కల్పించారు. పట్టణంలో మతిస్థిమితం లేని మహిళకు ఆశ్రయం కల్పించి ఆదుకోవాలని సామాజి కార్యకర్తలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ సదరు మహిళ ఆచూకీ తెలుసుకొని ఆమె యోగ క్షేమాలు చూడాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి సఖీ కేంద్రం నిర్వాహకులకు ఈ బాధ్యతను అప్పగించారు. సఖీ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ దారవేన స్వప్న యాదవ్ తన సిబ్బందితో కలిసి సదరు మహిళ ఉన్న చోటుకు ఆమె గురించి ఆరా తీశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు స్థానికుల సహకారంతో మతిస్థిమితంలేని మహిళను సఖీ కేంద్రం ప్రత్యేక వాహనం ద్వారా హైదరాబాద్‌లోని అమ్మనాన్న ఆశ్రమానికి తరలించారు. కార్యక్రమంలో సఖీ కేంద్రం ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, ఐటీ శ్రీనివాస్, సెక్యూరిటీ సందీప్, మల్టీ పర్పస్ వర్కర్ కవిత, పెద్దపల్లి పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుళ్లు సుజాత, శ్రీలత, సామాజిక కార్యకర్త సేవకుడు కుమ్మరి పరమేష్ పాల్గొన్నారు. మతిస్థిమితం లేని మహిళను గుర్తించిన సామాజిక సేవా పరులందరికీ సఖీ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

వారం ముందుగానే నిర్దేశిత ఉత్పత్తి

- ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు

రామగిరి, మార్చి 25: వారం ముందుగానే ఆర్జీ–3 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిందని జీఎం సుధాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన అధికారులు, కార్మికులకు అభినందనలు తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గానూ నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకున్నట్లు తెలిపారు. ఆర్జీ–3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించగా, 62.53 లక్షల టన్నుల బొగ్గును ఏడు రోజుల ముందుగానే ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థకు అద్భుతమైన నాయకత్వం అందించడమే కాకుండా క్షేత్ర స్థాయి పర్యటనలతో ఉద్యోగుల్లో చైతన్యం కలిగిస్తూ ప్రోత్సాహంను నింపుతూ చక్కని మార్గదర్శకత్వం అందిస్తున్న సంస్థ సీఎండీ బలరాం, ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ రావు, సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లుకు ధన్యవాదములు తెలిపారు. అలాగే సంస్థలోని వివిధ విభాగాల అధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమష్టి కృషితో భద్రతతో సాధిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

రామగుండం బల్దియా కార్యాలయాన్ని ముట్టడించిన సీపీఎం నాయకులు

'ఖని'లో కదం తొక్కిన కమ్యూనిస్టులు

- మహాధర్నా, మున్సిపల్ కార్యాలయం ముట్టడి
- ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్

కోల్‌సిటీ/జ్యోతినగర్, మార్చి 25: రామగుండం నగరంలోని ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు కన్నెర్ర జేశారు.గోదావరిఖనిలో మంగళవారం కదం తొక్కారు. రాష్ట్ర సర్కారు మోసపూరిత విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి ఎన్టీపీసీ వద్ద ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీగా గోదావరిఖనికి చేరుకొని అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామగుండం మున్సిపల్ కార్యాలయం ఎదుట మహాధర్నా చేపట్టారు. కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడారు. ఆరు గ్యారంటీలు అడిగితే అక్రమ అరెస్టులు చేస్తారా..?, అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో మూడేండ్ల క్రితం సీపీఎం పార్టీ భూపోరాటం చేసి సుమారు 600 మందికి ఇండ్ల స్థలాలు ఇప్పించిందని గుర్తుచేశారు. వారికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇంటి నంబ ర్లు, పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని సుందరయ్య నగర్, భగత్‌సింగ్, మల్లు స్వరాజ్యం కాలనీలో ప్రభుత్వ స్థలాల్లో భూపోరాటం ద్వారా ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రామగుండం నగర పాలక సంస్థలోని 50 డివిజన్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్ సీఎల్, సింగరేణి, ఎన్టీపీసీ తదితర పరిశ్రమల్లో స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికుల కోసం ఉద్యమాలు జరుగుతుంటే అక్రమంగా అరెస్టులు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు. నాడు అక్రమ అరెస్టులను ఖండించిన రేవంత్‌రెడ్డే, ఇప్పుడు తనదాకా వస్తే అవే పద్ధతులు పాటిస్తున్నాడని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

సీపీఎం రాష్ట్రకార్యదర్శికి ఘన స్వాగతం

పెద్దపల్లి టౌన్, మార్చి25: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి పెద్దపల్లి కమాన్ వద్ద ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. వంద బైక్‌లతో రాల్యీ తీశారు. అనంతరం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పెద్దపల్లి–కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, పెద్దపల్లిలో బైపాస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు భిక్షమయ్య, భూపాల్, కోట రమేశ్, ఎరవెల్లి ముత్యంరావు, జ్యోతి, కల్లెపల్లి అశోక్, సీపెల్లి రవీందర్,మోదుంపల్లి శ్రావణ్, దిలీప్, ప్రశాంత్, వెంకటస్వామి, సాగర్, రాజేందర్, ఎండీ ఖాజా తదితరులు ఉన్నారు.

అలరించిన ప్రదర్శనలు

జూలపల్లి, మార్చి 25 ః పెద్దాపూర్‌లోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు బాగా ఆకట్టుకున్నాయి. హర్యాన రాష్ట్ర ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, వంటకాలు తయారీ, ఆచారాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రంగాల్లో పోటీలు ఏర్పాటు చేసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ షాదుల్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పులి స్వరూప, తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్రిమెంట్ డిమాండ్లు పరిష్కరించాలి

జ్యోతినగర్, మార్చి 25: ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ అగ్రిమెంట్ డిమాండ్లు పరిష్కరించాలని ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కౌశికహరి, కడారి సునీల్ పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీపీసీ లేబర్‌గేట్‌లో జరిగిన జేఏసీ గేట్‌మీటింగ్‌లో వారు మాట్లాడారు. 2018లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం ప్రమోషన్ పాలసీ, డిపెండెంట్ ఉద్యోగులకు అలవెన్స్ రావడం లేదన్నారు. 60 ఏండ్ల వయోపరిమితి, మెడికల్ పేరిట యాజమాన్యం కార్మికులను భయందోళన గురిచేస్తుందన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యలను నాలుగు రోజుల్లో పరిష్కరించకుంటే పెద్ద ఎత్తు ఆందోళన కార్యక్రమాలు చేపతామని హెచ్చరించారు. ఇక్కడ కార్మిక సంఘాల నాయకులు ఆర్ రాయమల్లు, ఆర్ లక్ష్మణ్, నాగభూషణం ఉన్నారు.

పోలీసుల అదుపులో జేఏసీ నాయకులు

ఎన్టీ పీసీ లేబర్‌గేట్‌లో ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు తలపెట్టిన గేట్‌మీటింగ్‌కు అనుమతి లేదని పోలీసులు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు నాంపాని శంకర్, చిలుక శంకర్, భూమయ్య, ఎం కొమురయ్యను అదుపులోకి తీసుకున్నారు. ఉదయం ఫోన్ ద్వారా ఎక్కడ ఉన్నారో వివరాలు తెలుసుకున్న ఎన్టీపీసీ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న ఇద్దరు జేఏసీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరిని ఇంటి వద్ద అదుపులోకి తీసుకోని పోలీస్టేషన్‌కు తరలించారు. ఉదయం 7నుంచి 9గంటల వరకు ఠాణాలో ఉన్నారు. అనంతరం నాయకులను పోలీసులు వదిలిపెట్టారు.

పెద్దపల్లిలో వరుస దొంగతనాలు

పెద్దపల్లి టౌన్ మార్చి25: పట్టణంలో సోమవారం రాత్రి బంగారు ఆభరణాల తయారీ దుకణాంలో ఒంటరి మహిళ మాస్క్ ధరించి షాపులో చొరబడి వంద గ్రాముల బంగారం, రూ. 40 వేలు ఎత్తుకెల్లినట్లు షాపు నిర్వాకుడు బంగారం వ్యాపారి దేవరకొండ కరుణకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సోమవారం రాత్రి 8గంటలకు షాపుకు తాళంవేసి వేళ్ళామని, తిరిగి మంగళవారం ఉదయం వచ్చి చూసే సరికి షాపు తాళం పగులగొట్టి ఉన్నదని, షాపులోపలికి వెల్లి చూడగా దుకణాంలోని వంద గ్రాముల బంగారం, క్యాష్ కౌంటర్ పక్క డ్రాలోని నగదు రూ. 40వేలు పోయినట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు పిర్యాదు చేశామని తెలిపారు. దొంగతనం జరిగిన పైడ బజారులోని షాపును పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేశ్ సిబ్బందితో పరిశీలించారు. కరుణాకర్ పిర్యాదు చేయడంతో కేసు నమోదు చుసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

కోర్టుకు హాజరుకాని వ్యక్తి రిమాండ్

పెద్దపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన చంద్రగిరి రమేశ్ ఓ కేసు విషయంలో కోర్టు ఇచ్చిన సమయానికి హాజరు కాకుండ తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తిని మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి తప్పించుకు తిరుగుతున్న రమేశ్‌ను జడ్జీ తీర్పు ప్రకారం నాన్ బెయిల్ వారెంట్ జారీ చేయగా రమేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మారుపేర్ల సమస్య పరిష్కారానికి కృషి

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 25: సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి ఐఎన్టీయూసీ కృషి చేస్తుందని యూనియన్ సెక్రెటరీ జనరల్, తెలంగాణ కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. ఈమేరకు స్థానిక యూనియన్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంకు యూనియన్ అండగా ఉంటుందన్నారు. మారుపేర్ల సమస్యలపై ఇటీవల రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లాడని తెలిపారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు సింగరేణి కార్మికుల సంక్షేమంకు కట్టుబడి ఉన్నారన్నారు.

హనుమాన్ మాలతో పాఠశాలకు విద్యార్థి

- అనుమతించని ఓ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం
- హనుమాన్ భక్తులు, బీజేపీ నాయకుల ఆందోళన

పెద్దపల్లి కమాన్, మార్చి 25 : కుల మతాలకతీతంగా విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన ఓ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అందుకు భిన్నంగా ప్రవర్తించింది. హనుమాన్ మాలధారణ వేసుకున్న 9వ తరగతి విద్యార్థిని స్కూల్‌లోకి రానివ్వకుండా మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరించింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామానికి చెందిన అమర్‌నాథ్ మూడు రోజుల క్రితం హనుమాన్ మాల వేసుకున్నాడు. పెద్దపల్లి సెయింట్ ఆన్స్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఆ బాలుడు సోమవారం పాఠశాలకు యధావిధిగా వచ్చి వెళ్లాడు. కానీ, మంగళవారం మాత్రం అమర్‌నాథ్ స్కూల్‌కు రావడంతోనే ప్రిన్సిపాల్ తరగతి గదికి వచ్చి.. 'ఎవరి అనుమతితో మాల వేసుకున్నావు? స్కూల్‌కు రావడానికి నీకెవరు పర్మిషన్ ఇచ్చారు?' బయటకు వెళ్లూ' అంటూ కోపోద్రిక్తురాలైంది. దీంతో విద్యార్థి అమర్‌నాథ్ స్కూల్ ఆవరణలో సుమారు రెండు గంటల సేపు నిలబడ్డాడు. ప్రిన్సిపాల్‌ను ఎంత బతిమిలాడినా అనుమతించకపోవడంతో విద్యార్థి తన ఇంటికెళ్లి కుటుంబసభ్యులకు విషయం చెప్పగా, వారు స్థానిక హనుమాన్ భక్తులకు, బీజేపీ నాయకులకు సమాచారం ఇచ్చారు. వెంటనే బీజేపీతో పాటు వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, హనుమాన్ భక్తులు సెయింట్ ఆన్స్ స్కూల్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. విద్యార్థుల మధ్య వైషమ్యాలను సృష్టిస్తూ, మతాల మధ్య చిచ్చుపెడుతున్న స్కూల్ ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి పోలీసులు అక్కడి చేరుకుని నాయకులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. విద్యార్థి అమర్‌నాథ్‌ను స్కూల్‌లోకి అనుమతించని సెయింట్ ఆన్స్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్టు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ అందించాలి

రామగిరి, మార్చి 25 : రిటైర్డ్ కార్మికులకు సకాలంలో బెనిఫిట్స్ అందించాలని ఆర్జీ–3 ఏరియా జీఎం నరంద్రే సుధాకర్ రావు సూచించారు. రామగుండం–3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాల సంక్షేమాధికారులతో పాటు ఏరియా పర్సనల్ విభాగం అధికారులతో మంగళవారం జీఎం తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై దిశా నిర్దేశం చేశారు. ముందుగా గనుల సంక్షేమాధికారులు, సంబంధిత గనుల విభాగాల్లో పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పన పదోన్నతులు క్రమశిక్షణాచర్యలు లాంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలు అందించారు. ప్రస్తుతం గనులు, విభాగాలలో టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పనలో పెండింగ్ లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటున్న సంక్షేమాధికారులు, ఏరియా పర్సనల్ విభాగం అధికారులను ప్రశంసించారు. సమావేశంలో గనుల ప్రాజెక్ట్ ఆఫీసర్లు సీహెచ్ వెంకటరమణ, జే రాజశేఖర్, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కేవీ రామారావు, పీ సుధాకర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, అధికారులు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, ఎండీ మతీన్ హుస్సేన్, పీ రాజేశం, బీ మురళి, సాయికృష్ణ , ప్రీతి, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌షిప్‌లో చోరీ.. రూ.25వేల సొత్తు స్వాహా

జ్యోతినగర్, మార్చి 25: ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని సీ టైపు క్వార్టర్‌లో ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ అధికారి శ్రీనివాసరావు క్వార్టర్‌లో గుర్తు తెలియని దొంగలు చోరబడి రూ. 25వేల ఖరీదు చేసే వెండి అభరణాలను ఎత్తుకెళ్లారు. ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 22న కుటుంబంతో కలిసి ఊరికి వెళ్లిన అధికారి మంగళవారం తిరిగి ఇంటికి వచ్చారు. దొంగలు క్వార్టర్ తలుపునకు ఉన్న తాళం పగులగొటి సొత్తు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సన్మానం

పాలకుర్తి, మార్చి25: పాలకుర్తి మండలం కూరగాయాల మార్కెట్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు బదావత్ రాజేశం ఇటీవల గోదావరిఖని నుంచి ఎర్రవల్లి వరకు జరిగిన మహాపాదయాత్రలో పాల్గొనగా మంగళవారం ఈసాలతక్కళ్లపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు సన్మానం చేశారు. కాంగ్రెస్‌పాలనలో ఎండిన గోదావరి దుస్థితిని తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు విన్నవించేందుకు గోదావరిఖని నుంచి ఎర్రవల్లి వరకు పాదయాత్ర విజయవంతంగా పూర్తిచేసిన బదావత్‌రాజేశం దంపతులను సన్మానించారు. నాయకులు ముల్కల కొమురయ్య, బండి శ్రీనివాస్‌గౌడ్, కుడక రాజయ్య, దుబాసి బాలరాజు, గూళ్ల శ్యాంసుందర్, ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ సిటీ : గోదావవరిఖనిలో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

మంథని, మార్చి 25: హైదరాబాద్‌లో న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను నిరసిస్తూ మంథనిలో న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపు మేరకు మంథనిలో న్యాయవాదులు ఇజ్రాయిల్ మృతికి సంతాపం తెలుపుతూ విధులు బహిష్కరించారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మూల స్వాతిగౌడ్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తమరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్‌రెడ్డి, కోశాధికారి ఆంజనేయులు, న్యాయవాదులు శశికాంత్‌కాచే, రమేశ్ బాబు, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, శశిభూషణ్ కాచే, జంజర్ల శేఖర్, ఆర్ల నాగరాజు, సుభాష్, శ్రీనివాస్, వెంకటరామ్‌రెడ్డి, రాచర్ల రాజేందర్ పాల్గొన్నారు.

పెద్దపల్లిలో..

పెద్దపల్లి కమాన్, మార్చి 25 :న్యాయవాది ఇజ్రాయిల్ దారుణహత్యను ఖండిస్తూ పెద్దపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. పెద్దపల్లి సబ్‌కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్, బాబ్జీ సంతోష్, మల్లేశం, శ్రీకాంత్, అశోక్ ఉన్నారు.

ఖనిలో

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 25: బార్ అసోసియేషన్ పిలుపుమేరకు గోదావరిఖనిలోని న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధానకార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, కమిటీ కార్యవర్గ సభ్యులు గోసిక ప్రకాశ్, పులిపాక ప్రవీణ్‌కుమార్, వరలక్ష్మీతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు చందాల శైలజ, గొర్రె రమేశ్, వేల్పుల అరుణ్, జాపతి రాజేశ్, జూపాక వెంకట్, రంగు శ్రీనివాస్, నూతి సురేశ సహనవాజ్, అసంపల్లి రవీందర్, ప్రసన్న, అంజలి ఉన్నారు.

**రక్షణ చట్టం అమలుకు కృ